**ECE Department Conducted Training Program on Data Analysis using Python in Association with APSSDC from 31.7.23 to 5.7.23 for Final Year Students**

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
ఎన్.టి.ఆర్ జిల్లా వార్తలు
మంగళవారం 1 ఆగస్టు 2023



## ఈసీఈ విద్యార్థులకు వర్క్‌షాప్

ఉంగుటూరు: విద్యతోపాటు సాంకేతిక అంశాల్లో నైపుణ్యాలు, పరిజ్ఞానం మెరుగుపరచుకున్న విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ప్రతినిధులు కె.మీనాక్షి, షేక్ రుబీనా అన్నారు. తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో డేటా విశ్లేషణ, పైథాన్ ప్రోగ్రామింగ్‌పై ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో ఈసీఈ ఫైనలియర్ విద్యార్థులకు ఆరురోజులపాటు నిర్వహించే వర్క్‌షాప్‌ను సోమవారం ప్రారంభించారు. ఈసీఈ విభాగాధిపతి బత్తుల నాంచారయ్య, చైర్మన్ సుంకర రామబ్రహ్మం, డైరెక్టర్ కె.రాజశేఖరరావు, ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్, డీన్స్, ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు విచ్చేసి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. వర్క్‌షాప్ కో-ఆర్డినేటర్ కె.నిత్య పర్యవేక్షించారు.

ఈనాడు
అమరావతి
కృష్ణా
మంగళవారం ఆగస్టు 1, 2023 5



# సాంకేతిక కార్యశాల ప్రారంభం

**ఉంగుటూరు (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే :** ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో డేటా విశ్లేషణ, పైథాన్ సాంకేతిక ప్రోగ్రామ్‌పై విద్యార్థులకు సోమవారం ప్రత్యేక కార్యశాల ప్రారంభించారు. ఐదురోజుల పాటు కొనసాగే ఈ కార్యశాలలో.. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థకు చెందిన కె.మీనాక్షి బృందం ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈసీఈ విభాగాధిపతి బి.నాంచారయ్య సాంకేతిక అంశాలపై మెలకువలు తెలియజేశారు. ఛైర్మన్ రాంబ్రహ్మం, డైరెక్టర్ రాజశేఖర్, ప్రిన్సిపల్ ప్రసాద్‌లు విద్యార్థులను అభినందించారు. కోఆర్డినేటర్ నిత్య తదితరులు పాల్గొన్నారు.